COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్ధం/ప్రసారార్ధం : విజయవాడ,
తేది : 21 జూలై, 2022.

**ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నమైన విశాఖ ఉక్కుపై**
**కేంద్ర మంత్రి వాఖ్యలు ఉపసంహరించుకోవాలి.**
**ఆంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి.**
**- సిపిఎం డిమాండ్**

విశాఖ ఉక్కు ఆంద్రుల హక్కు ఉద్యమంలో 32మంది ప్రాణాలర్పించారు. వేలాది మంది నిర్వాశితులయ్యారు. కార్మికుల శ్రమ ఫలింతగా 3.4 మిలియన్ టన్నుల నుంచి 7.3 మిలియన్ టన్నులకు విస్తరించబడంది. కేవలం 5000 కోట్ల కేంద్ర పెట్టుబడితో ప్రారంభమైన విశాఖ స్టీల్‌ప్లాంట్ నేడు కార్మికుల కృషి ఫలితంగా 3 లక్షల కోట్లకు చేరుకున్నది. అంతేకాక ఈ ఆర్ధిక సంవత్సరంలో రూ.930 కోట్లకు పైగా లాభాలను ఆర్జించింది. ఇటువంటి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రవేటీకరిస్తే మీకేంటి నష్టం అంటూ కేంద్ర ఉక్కు శాఖా మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కార్మిక సంఘాల ప్రతినిధులతో అపహాస్యం చేస్తూ మాట్లాడం తెలుగు ప్రజలను ఆత్మగౌరవాన్ని కించపరచడమే. ఇప్పటికే విశాఖలోని జింక్ పరిశ్రమను పూర్తిగా మూసేసి ఆ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తీరు విశాఖ ప్రజలు మరిచిపోలేదు. జింక్ పరిశ్రమ మూతతో వీదులపాలైన వేలాది కుటుంబాల వ్యద విశాఖ ప్రజలకు గుర్తుంది.

ఆంధ్ర ప్రజల త్యాగాలను, కార్మికుల శ్రమను కించపరుస్తూ స్టీల్ మంత్రి చేసిన వాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని ఆంద్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. స్టీల్‌ప్లాంట్‌ను ప్రవేటీకరిస్తాం లేదా మూసేస్తాం అంటూ కేంద్ర బిజేపి ప్రభుత్వం, మంత్రులు పదేపదే ప్రకటిస్తున్నప్పటికి రాష్ట్ర వైయస్సార్‌సిపి, తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు ప్రతిఘటించకుండా బిజేపికి అనుకూల వైఖరి అవలంబించడం రాష్ట్రానికి నష్టం. ప్లాంట్ ఉత్పత్తిని కావాలనే కేంద్ర ప్రభుత్వం తగ్గిస్తూ రోజుకో డిపార్ట్‌మెంట్‌ను ప్రవేటు వారికి కట్టబెట్టే విదంగా కుట్రలు చేస్తున్నప్పటికి అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరుమెదపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది.

విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్‌ప్లాంట్. లక్షమందికి పైగా ప్రజలకు ఉపాది కల్పిస్తున్న ఈ పరిశ్రమను పరిరక్షించాల్సింది పోయి ఈ పార్టీలు బిజేపి ఉచ్చులో పడి రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయి.

ఈ నష్టాన్ని అర్ధంచేసుకున్న కార్మిక సంఘాలు ఐఖ్యతతో పోరాడుతున్నాయి. ఈ పోరాటాన్ని బలపరిచి స్టీల్‌ప్లాంట్‌ను రక్షంచే దిశగా అన్ని రాజకీయ పక్షాలు ఒకే నినాదంతో ముందుకు కదలాలని సిపిఎం పార్టీ కోరుతున్నది. మంత్రులు తమ ఇష్టానుసారం భాద్యతారహిత్యంగా వాఖ్యలు చేస్తే ప్రజలనుంచి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదని సిపిఎం హెచ్చరిస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి